BHARATH SAMACHAR DIGITAL

15, సెప్టెంబర్ 2026, మంగళవారం

భారత్ సమాచార్

తుంగతుర్తిలో జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



భారత్ సమాచార్, సూర్యాపేట జిల్లా: తుంగతుర్తి మండల కేంద్రంలోని జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానికులకు అన్నదానం చేశారు.

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, పులుసు వెంకటనారాయణ, గోపగాని శ్రీను, కోల నరేందర్, దుర్గయ్య, నందన్, యాకన్న, వెంకన్న, వంశీ, రాంబాబు, నాగరాజు, వహీద్, శ్రీనివాస్, గణేష్, వెంకటేష్, నాగమల్లు, లతీఫ్, సాయి కృష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar